**విలేఖరులు కావలెను**

ప‌త్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం
# జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 22 సోమవారం, ఏప్రిల్ 29, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8



## ఈ సారి కేంద్రంలో వచ్చేది హంగే..
## 15 సీట్లు వస్తే బీఆర్ఎస్‌దే కీలకపాత్ర : కేసీఆర్

బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో హంగ్ రాబోతుందని.. అందులో బీఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర పోషించబోతుందని కేసీఆర్ స్పష్టం చేశారు. వరంగల్, హన్మకొండలో ఆయన రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. 'ఈ రోజు ప్రచారం దంబాచారం. నరేంద్ర మోదీకి కూడా 200 సీట్లు దాటే పరిస్థితి లేదు. రోజూ పేపర్లలో వార్తలు వస్తున్నయ్. ఈ మోఖాలో ఇవాళా.. తెలంగాణలో పార్లమెంట్ సీట్లన్నీ మనమే గెలిస్తే పేగులు తెగేదాకా కొట్లాడే ఒకే ఒక పార్టీ బీఆర్ఎస్ పార్టీ. 14-15 ఎంపీలతో మనంపోతే.. కేంద్రంలోని హంగ్ పార్లమెంట్ వస్తే కీలకమైన పాత్ర పోషించే అవకాశం తెలంగాణకు ఈ రోజు ఉంది. మన గోదావరి కాపాడుకోవాలన్నా.. కృష్ణా నది కాపాడుకోవాలన్నా.. తెలంగాణకు రావాల్సిన నిధులు రాబట్టుకోవాలన్నా.. మన ప్రాజెక్టులకు జాతీయ హోదా రావాలన్నా.. నిరుద్యోగ సమస్య తీరాలన్నా.. మన బతుకులు బాగుపడాలన్నా.. ఖచ్చితంగా బీఆర్ఎస్ అభ్యర్థులు గెలవాలి. అదే క్షేమం' అన్నారు.

### మీరిచ్చే బలంతోనే కొట్లాడేది..

'రైతుబంధు పోయిందా? కరెంటు బంద్ అయ్యిందా? కోతలు వచ్చినయా? వడ్లు కొంటున్నరా? బోనస్ ఇసు్తన్నరా? బోనస్ బోగస్ అయ్యిందా? ఇవన్నీ మోసాలు చేసిన తర్వాత గోదావరి ఎత్తుకుపోతా అనే బీజేపీకి గానీ.. వాగ్దానాలను భంగం చేసిన కాంగ్రెస్‌కు ఓటేస్తే ఏమైతది ? మేం అన్నీ మోసం చేసినా.. మళ్లీ మాకే ఓటేశారని అన్నీ పండవెడుతరు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచాలి. ఇవాళ తెలంగాణ ప్రజలు, కాంగ్రెస్‌కు పంచాయితీ పడ్డది. ప్రజల తరఫున పొట్లాడే పంచు ఎవరు? పోయిన ఎలక్షన్ల కిందపడగొట్టి.. మళ్లీ ఇప్పుడు పంచుకమ్మంటరు. నేనేనా? బీఆర్ఎస్సేనా? కొట్లాడుదామా? యుద్ధం చేద్దామా? గోదావరిని కాపాడుకుందామా? కృష్ణాను కాపాడుకుందామా? మళ్లీ బీఆర్ఎస్ గవర్నమెంట్‌లాగా రైతుబంధు ఇచ్చుకుందామా? కంటి నిండా కరెంటును తెచ్చుకుందామా? ఇది జరగాలంటే సుధీర్‌కుమార్ గెలవాలి. మీరు నాకిచ్చే బలంతోనే కదా? కొట్లాడేది' అన్నారు.

::: సిఎం రేవంత్‌రెడ్డి

# బిఆర్ఎస్‌కు మూడో స్థానమే



హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా 17 పార్లమెంట్ స్థానాల్లో జరిగే ఎ న్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులకు మూడోస్థా నం దక్కుతుందని, నల్లగొండ, ఖమ్మం స్థానాల్లో మాత్రమే రెండోస్థానం దక్కుతుందని తమ సర్వేలో తేలిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు, తాము అధికారంలోకి వచ్చాక విద్యుత్, వాటర్ విషయంలో లె క్కలు తీద్దామని, గతంకన్నా ఇప్పుడు తా ము జాగ్రత్తతో వ్యవహారిస్తున్నా మని, ని రంతరం కరెంట్‌పోకుండా చూడా లని అ ధికారులకు ఆదేశాలు జారీ చేశామని సి ఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్‌లో ని తన నివాసంలో శనివారం విలేకరుల తో సిఎం రేవంత్ చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ తాము అధికారంలోకి వచ్చినప్పుడు ఎండిపోయిన రిజర్వాయర్ల ను బిఆర్ఎస్ ప్రభుత్వం తమకు అప్పచెప్పిందని, ప్రస్తుతం దానివల్ల రా ష్ట్రవ్యాప్తంగా బోర్లు ఎండిపోయాయని ఆ యన తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన కొత్తలో కొందరు అధికారులు బిఆర్ఎస్‌కు తొత్తులుగా వ్యవహరించారని ఆ సమయంలో వారు వాటర్, కరెంట్ సరఫరా విషయంలో కావాలనే ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని సిఎం రేవంత్ ఆరోపించారు. దానిని తాము గమనించి కొందరు అధికారులపై చర్యలు చేపట్టామని, ప్రస్తుతం సమస్య సద్దుమణిగిందని అన్నారు.కరెంట్, వాటర్ విషయంలో బిఆర్ఎస్ కుటిల రాజకీయాలు చేయడంతో పాటు ఆ తప్పును మా ప్రభుత్వంపై నెట్టివేయడానికి ప్రయత్నించిందని, దానిని తాము తిప్పికొట్టడంలో విజయవంతం అ య్యామని సిఎం రేవంత్ అన్నారు. ప్రస్తుతం కొత్త కరెంట్ కనెక్షన్‌లకు త మ ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందని, ఆయా ఏరియాల్లో కొత్త కనెక్షన్‌లు ఇచ్చేటప్పుడు కొంతమేర అక్కడక్కడ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతోందని రేవంత్ తెలిపారు. లేనిపోని అబద్ధాలతో కెసిఆర్ దుష్ప్రచారం చేస్తున్నారని సిఎం రేవంత్ మండిపడ్డారు. మొన్న సూర్యాపేటలో కరెంట్ పోయిందని కెసిఆర్ అబద్ధం చెప్పారని, ఈరోజు మహబూబ్‌నగర్‌లోనూ కెసిఆర్ అవే అబద్ధాలు చెప్పారని సిఎం రేవంత్ ఫైరయ్యారు. కెసిఆర్ ఇంత అధికార దాహం ఎందుకని సిఎం ప్రశ్నించారు.

### రైతుల మృతులపై బిఆర్ఎస్‌వి తప్పుడు ఆరోపణలు

తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు 200మంది రైతులు మృతిచెందారని బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వానికి అందిన లెక్కల ప్రకారం ఇప్పటివరకు 18 మంది రైతులు మృతిచెందారని, దానికి సంబంధించి వారి కుటుంబాలు ప్రభుత్వం నుంచి సాయం కోసం దరఖాస్తు చేసుకున్నాయని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అధికారంలోకి వచ్చిన నాలుగునెలల్లో గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలకు సుమారుగా రూ.24 వేల కోట్ల పైచిలుకు చెల్లించామని ఆయన అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు, అవినీతికి సంబంధించి వైట్‌పేపర్‌ను తాము విడుదల చేశామని, దీనికి సంబంధించి అసెంబ్లీలో చర్చ చేపట్టామని ఆ చర్చలో పాల్గొనాలని బిఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ సిఎం కెసిఆర్‌కు సూచించినా ఆయన అసెంబ్లీ వైపు రాలేదని సిఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



## రేవంత్‌రెడ్డివి ఆపదమొక్కులు

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పా ర్లమెంట్ ఎన్నికల్లో గెలిచేందుకు ఆపద మొక్కులు మొక్కుతున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎంఎల్ఎ కెటిఆర్ ధ్వజమెత్తారు. ఇచ్చిన మాట నిలుపుకోలేని అసమర్థ నాయకుడు రేవంత్‌రెడ్డి అని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి ఒట్లను వింటున్న దేవుళ్లు భయంతో పారిపోతున్నారని విమర్శించా రు. తెలంగాణ భవన్‌లో శనివారం కెటిఆర్ మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రేవంత్ రెడ్డి తన సొంత జిల్లాలో గెలవడం కూడా కష్టమే అని కెటిఆర్ పేర్కొన్నారు. తాను ఇంఛార్జ్‌గా ఉన్న దగ్గర ఓడిపోతే పరువు పోతుందని రేవంత్ రెడ్డి ఆ బాధ్యతల నుంచి తప్పుకున్నారని ఆరోపించా రు. కాంగ్రెస్ పార్టీ నాయకులవి చిల్లర, ఉద్దెర మాటలు అని విమర్శించారు. ప్రభుత్వం చెప్పిన పథకాలకు సంబంధించి ఇప్పటి దాకా ఒక్క రూపాయి కూడా ఎవరి ఖాతాలోకి చేరలేదని, రూ. 500 బోనస్, రూ. 4 వేల పెన్షన్, రైతు కూలీలకు రూ. 12 వేలు, కౌలు రైతులకు రైతు భరోసా, విద్యార్థినులకు స్కూటీలు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వీటిలో ఏ ఒక్కటి కూడా కాంగ్రెస్ పార్టీ నెరవేర్చలేదని అన్నారు. ప్రజలందరికీ కాంగ్రెస్ చెప్పిన మాటలు నమ్మి మోసపోయామని అర్థమైందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ చేతిలో మోసపోయిన ప్రజలంతా మళ్లీ మోసపోకుండా జాగ్రత్త పడాలని కోరారు. ఆగస్ట్ 15న రుణమాఫీ అని మరోసారి రైతులను మోసం చేసే పని పెట్టుకున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డిది మాట నిలుపుకున్న చరిత్ర కాదు అని పేర్కొన్నారు. నేతి బీరకాయలో నెయ్యి ఉండని తీరుగానే రేవంత్ రెడ్డి మాటల్లో నిజాయితీ ఉం డదని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రిగా అవకాశం ఇచ్చిన పార్టీకే రేవంత్ రెడ్డి కట్టుబడి లేదు అని, ఆయన ఏ సవాలుకి కట్టుబడి ఉన్నాడో చెప్పాలని అడిగారు. కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం అన్నాడు..జిహెచ్ఎంసి ఎన్నికల్లో కూడా గెలుస్తామని చెప్పి ఓడిపోయిన తర్వాత మాట తప్పాడు అని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేందుకు రేవంత్‌రెడ్డి మోసం పార్ట్ 1 ఎంచుకున్నారు..ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల కోసం మోసం పార్ట్ -2 మొదలు పెట్టారని కెటిఆర్ విమర్శించారు.

## చంద్రబాబులాగా నేనేమీ బడాయిలు చెప్పడంలేదు... మీరే మార్కులు వేయండి: సీఎం జగన్



సీఎం జగన్ ఇవాళ నెల్లూరు జిల్లా కందుకూరులో ఎన్నికల ప్రచార సభకు హాజరయ్యారు. కందుకూరు అసెంబ్లీ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్, నెల్లూరు పార్లమెంటు స్థానం వైసీపీ అభ్యర్థి విజయసాయిరెడ్డిలను అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కందుకూరు సభలో ఆయన ప్రసంగిస్తూ, తానేమీ చంద్రబాబు మాదిరిగా సెల్ ఫోన్లు నేనే కనిపెట్టాను అని బడాయిలు చెప్పడంలేదని అన్నారు. ఈ 58 నెలల కాలంలో తన పాలన ప్రోగ్రెస్ రిపోర్టును రాష్ట్ర ప్రజల ముందు ఉంచుతున్నానని, ప్రజలే మార్కులు వేయాలని అన్నారు. మీ బిడ్డ జగన్ కు మీరు అధికారం ఇవ్వడం వల్లే మీ గ్రామాల్లో కొత్తగా ఏడు వ్యవస్థలు అందుబాటులోకి తీసుకురాగలిగాడు అని వివరించారు. గ్రామ/వార్డు సచివాలయాలు, 60-70 ఇళ్లకు ఒక వాలంటీరు, నాడు-నేడు పథకంతో రూపురేఖలు మారిన ప్రభుత్వ పాఠశాల, అందులో ఇంగ్లీషు మీడియం చదువులు, రైతన్నల కోసం ఆర్బీకే వ్యవస్థలు, విలేజ్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్, ఆరోగ్య సురక్ష సేవలు, మహిళా పోలీస్, ఓ డిజిటల్ లైబ్రరీ, ఫైబర్ గ్రిడ్ వంటివి ఈ 58 నెలల కాలంగా సాకారం చేశాం అని సీఎం జగన్ వివరించారు. ఈ వ్యవస్థలన్నీ ఇలాగే కొనసాగాలంటే, నా పాలన బాగుందంటే మన పార్టీకి ఓటేయండి అని పిలుపునిచ్చారు. ఇప్పుడు అందిస్తున్న అమ్మఒడి, ఆసరా, చేయూత, పెన్షన్ పథకాలన్నీ అందాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటేయాలని అన్నారు. "మనది ఇంటింటా కనిపించే అభివృద్ధి. మరి చంద్రబాబుది కేవలం ఈనాడు, ఈటీవీ, ఏబీఎన్, టీవీ5లో మాత్రమే కనిపిస్తుంది. అందరూ ఆలోచించాలి. చంద్రబాబుకు ఓటేస్తే ప్యాకేజి స్టార్ కు ఇంత, ఈనాడు రామోజీరావుకు ఇంత, ఆంధ్రజ్యోతి రాధాకృష్ణకు ఇంత, టీవీ5 నాయుడికి ఇంత... వీళ్లందరికీ నేరుగా డీబీటీ! దత్తపుత్రుడికి ఇంత, వదినమ్మకు ఇంత అంటూ వీరందరికీ మనీ ట్రాన్స్ ఫర్!... జన్మభూమి కమిటీలకు పేటీఎం! దీనిపై అందరూ ఆలోచించమని కోరుతున్నా. మీ జగన్ బటన్ నొక్కితే నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాలోకి నగదు చేరుతుంది. అదే చంద్రబాబు నొక్కితే తన పెత్తందారీ మిత్రుల ఖాతాల్లోకి చేరుతుంది. ఇదే రాష్ట్రం... ఇదే బడ్జెట్! అప్పులు కూడా అప్పటికన్నా ఇప్పుడే తక్కువ... గ్రోత్ రేట్ కూడా పెరిగింది. మీ బిడ్డ ఎలా బటన్లు నొక్కగలిగాడు... కనీవినీ ఎరుగని విధంగా మీ బిడ్డ ఇన్ని స్కీములు ఎలా ఇవ్వగలిగాడు... నా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి రూ.2.70 లక్షల కోట్లు ఎలా వేయగలిగాడు అని ఆలోచించమని ప్రజలను కోరుతున్నా. ఈ డబ్బంతా చంద్రబాబు పాలనలో ఎవరి జేబుల్లోకి వెళ్లిందో ఓసారి గమనించాలి. ప్రలోభాలు, మోసాలతో వస్తున్న చంద్రబాబుకు ఓటేసి ప్రజలు మోసపోవద్దని కోరుతున్నా" అంటూ సీఎం జగన్ ప్రసంగించారు.



## ముస్లిం రిజర్వేషన్లపై జగన్ విషప్రచారం చేస్తున్నాడు... ఎట్టి పరిస్థితుల్లోనూ తీసేయం: చంద్రబాబు

కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం గూడూరులో ఏర్పాటు చేసిన ప్రజాగళం సభకు టీడీపీ అధినేత చంద్రబాబు హాజరయ్యారు. ఇవాళ గూడూరులో జన ప్రభంజనం కనిపిస్తోందని, ప్రజల్లో పెద్ద ఎత్తున తిరుగుబాబు కనిపిస్తోందని అన్నారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగా సామాజిక న్యాయానికి పెద్దపీట వేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని స్పష్టం చేశారు. ఆలూరు, మంత్రాలయం, కోడుమూరు నియోజకవర్గాల్లోనూ జన స్పందన చూస్తున్నా... మనకు ఇక తిరుగులేదు అని పేర్కొన్నారు. అన్ని కులాలకు న్యాయం చేసే పార్టీ టీడీపీ అని, జనాభా దామాషా ప్రకారమే టికెట్లు ఇచ్చామని చంద్రబాబు వెల్లడించారు. సైకో జగన్ ఎప్పుడూ మాటలు చెబుతూ మోసాలు చేసే వ్యక్తి అని విమర్శించారు. నేను చెప్పింది చేస్తాను... ఒకవేళ చేయలేనిదైతే ఆ విషయం కూడా చెబుతాను... నాది ఒకటే ఆలోచన... 40 ఏళ్లు నన్ను ఆదరించారు... నేను మళ్లీ మీ అందరినీ అన్ని విధాలా అభివృద్ధి చేసి ఏపీని దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా మార్చేందుకు ముందుకు వచ్చాను అని చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో తీవ్రంగా నష్టం జరగడం వల్లే కూటమి కట్టామని స్పష్టం చేశారు. "1995 నుంచి టీడీపీ ఎన్డీయేలో ఉంది. 2014 నుంచి 2019 వరకు ఎన్డీయేలో ఉంది. ఇక్కడుండే ముస్లిం సోదరులకు ఎవరికైనా అన్యాయం జరిగిందా? ఎప్పుడైనా అన్యాయం చేశామా? హైదరాబాదులో ముస్లిం యూనివర్సిటీ తెచ్చింది నేనే. అది కూడా వాజ్ పేయి ప్రధానిగా ఉన్న సమయంలో. ఆ తర్వాత హజ్ హౌస్ కట్టి హైదరాబాద్ నుంచి నేరుగా మక్కా పంపే ఏర్పాట్లు చేశాం. 13 జిల్లాల్లో ఉర్దూను రెండో భాషగా ప్రారంభించింది మేమే. విభజన జరిగిన తర్వాత దుకాన్ ఔర్ మకాన్ పథకం ఇచ్చాం. దుల్హన్ పథకం కింద 36 వేల మంది ముస్లిం ఆడబిడ్డలకు రూ.136 కోట్ల నిధులతో పెళ్లిళ్లు జరిపించాం. రంజాన్ తోఫా ఇచ్చాం, ఇమామ్ లు, మౌజన్ లకు పారితోషికం ఇచ్చాం. ముస్లింలకు ఫైనాన్స్ కార్పొరేషన్ ఇచ్చాం, వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడాం. 2014లో ముస్లిం రిజర్వేషన్ల కోసం సుప్రీంకోర్టులో ముస్లింల తరఫున న్యాయవాదులను ఏర్పాటు చేసిన పార్టీ తెలుగుదేశం. అని చంద్రబాబు వివరించారు.

## శ్రీరేణుకామాతజమదగ్ని, కళ్యాణోత్సవం. ఆహ్వానం భీముని మల్లారెడ్డి పేట్,




రాజన్న సిరిసిల్ల జిల్లా న్యూస్, జనసముద్రం , న్యూస్, ప్రతినిధి, ఏప్రిల్, 28, భీమునిమల్లారెడ్డిపేట్ శ్రీ రేణుక ఎల్లమ్మ జ మదగ్ని కళ్యాణ్ ఉత్సవం భీముని మల్లారెడ్డిపేట విలేజ్ లో సిద్ధయోగా కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుంది %ఝవ% 29/4/2024 సోమవారం, ఉదయం నుండి. 30/4/2024:మంగళవారం వరకు మరియు శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణోత్సవములు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది సిద్ధోగ మహోత్సవము కు చుట్టుపక్కల విలేజ్ లో వారు శ్రీ రేణుక ఎల్లమ్మ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా కోరడం జరుగుతుంది, గౌడ సంఘం, సభ్యులు, తెలియజేయడం జరుగుతుంది ఇట్టి కార్యక్రమంలో, కనుల విందుగా వీక్షించవలసిందిగా, కోరడం. జరుగుతుంది, శ్రీ రేణుక ఎల్లమ్మ, కళ్యాణ మహోత్సవం కు, అధిక. సంఖ్యలో. భక్తులు. పాల్గొనవలసిందిగా, శ్రీ రేణుక ఎల్లమ్మ,దేవి. గారి అనుగ్రహం, పొందగలరని, ప్రతి. ఒక్కరికి. పేరుపేరునా, ఆహ్వానించడం, జరుగుతుంది, మా యొక్క ఆహ్వానం ప్రతి ఒక్కరికి, ఆహ్వానంగా భావించి, అదికా, సంఖ్యలో, పాల్గొనవలసిందిగా, కోరడం. జరుగుతుంది, ఆలయ కమిటీ, గౌడ సంఘ సభ్యులు, భీముని మల్లారెడ్డిపేట్, గంభీరావుపేట, మండలం. సిరిసిల్ల జిల్లా,




## వాసవిక్లబ్ ఆధ్వర్యంలో ఎండలో చల్లని మజ్జిగ పంపిణీ


### పనసుపునూరి లక్ష్మి నారాయణ జ్ఞాపకార్థంగా ప్రతి రోజు మజ్జిగ పంపిణీ

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్. 28,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ వాసవిక్లబ్ యాదాద్రి భువనగిరి ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తాలో పనసుపునూరి లక్ష్మి నారాయణ జ్ఞాపకార్థంగా వారి తండ్రి రిటైర్మెంట్ టీచర్ బసవరాజు ఆదివారం ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవే మా మార్గం చేయూతే మా లక్ష్యంతో ప్రతి రోజూ భువనగిరి మున్సిపల్ పట్టణంలో ఎండలు మండుతున్న కారణంగా ఈ సేవ కార్యక్రమం చెయ్యడానికి మేం ముందుకు కదిలినాము. ఇది మేం చేసిన ఉచిత కార్యక్రమం. ఈసందర్భంగా వాసవి క్లబ్ సభ్యులు మాట్లాడుతూ సంపాదించేవారు చాలామంది ఉన్నారు కానీ మంచి పని చెయ్యడానికి మానవత్వం కలిగినవారు బహు తక్కువమంది ఉన్నారు. మంచి పని చేయడం ఒక బాధ్యతలా భావించి ఈ కార్యక్రమం చెయ్యడానికి ముందుకు వచ్చిన బసవరాజుకీ ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు తీవ్ర ఎండలో ఇబ్బందిపడకుండా ఉండాలని గమనించి ఉచితంగా మజ్జిగ ఇవ్వాలని నిర్ణయించుకున వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రెసిడెంట్ జిడిగం లక్ష్మయ్య,సోమశేఖర్,పోకల సోమన్న,పద్మాల ప్రభాకర్,మిత్తింటి భాస్కర్,ఎడవల్లి నవీన్ కుమార్, బాలేష్,జిల్లా విద్యాసాగర్,సోమ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు .



## మానవత్వం చాటుకున్న బీబీనగర్ పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్. 28,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రాయరావుపేట్ గ్రామానికి చెందిన విద్యార్థిని బండ కళ్యాణి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించడంతో. వారి కుటుంబంలో ముగ్గురు ఆడపిల్లలు ఉండడంతో వారి తల్లిదండ్రులు ఉన్నత చదువులు చదివించడానికి ఇబ్బంది పడటంతో విషయం తెలుసుకున్న బీబీనగర్ పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి 20000/- రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. భవిష్యత్తులో తన వంతు సహాయం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గడ్డం బాల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ పాలకూర జంగయ్య,నాయకులు కోరిమీల్ల కృష్ణారెడ్డి,రంగోల్ల సత్యనారాయణ,రంగోల్ల వంశీ,ఉడత నవీన్ కుమార్ గుప్తా,సతీష్,బొర్ర బాలయ్య,కలకొండ జయప్రకాష్ గుప్తా,సాధక్ అలి,గడ్డమీది కృష్ణ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఏడుపాయల దుర్గమ్మ తల్లి సల్లంగా చూడమ్మ,,, శివసత్తుల పూనకాలతో దద్దరిల్లినా దేవస్థానం



జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 28, (పాపన్నపేట) పాపన్నపేట మండల కేంద్రమైన శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని దేవస్థానం ఆదివారం సెలవు దినం కావడంతో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీ సంఖ్యలో రావడం జరిగింది అనంతరం భక్తులు మంజీరా నదిలో పుణ్యా స్నానాలు ఆచరించి కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారమైన ఏడుపాయల వన దుర్గమ్మకు ఓడి బియ్యం, బోనాలు, తలనీలాలు సమర్పించి వివిధ రూపాల్లో మొక్కలు చెల్లించుకున్నారు భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏడుపాయల పాలకమండలి తగు జాగ్రత్తలు తీసుకున్నారు అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఆధ్వర్యంలోగట్టి బందోబస్తు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, మరియు ఏడుపాయల పాలక మండలి భక్తులు పాల్గొన్నారు

## భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే సీపీఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ని గెలిపించండి:గాడి శ్రీనివాస్





యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్. 28,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రోజున బీబీనగర్ పట్టణ కేంద్రంలో ఇంటింటికీ ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ పాల్గొని మాట్లాడుతూ దేశంలో మతాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేస్తూ ప్రజల్ని మోసం చేస్తూ,కులాలు మతాల మధ్య అల్లర్లు సృష్టిస్తూ రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ,ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేట్ పరం చేస్తూ పెట్టుబడిదారీ వ్యవస్థ కొమ్ము కాస్తున్న పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలోని విద్య, వైద్యం,సాగు,త్రాగు, కార్మిక మరియు నిరుద్యోగ తదితర సమస్యలపై అనేక పోరాటాలు చేసి, పోరాటాలే ఊపిరిగా విద్యార్థి ఉద్యమం నుండి యువజన, ప్రజా సమస్యలపై యాదాద్రి జిల్లా వ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించి ఇండ్లు ఇండ్ల స్థలాల పోరాటాలను నిర్మించి విజయాలను సాధించిన భువనగిరి పార్లమెంట్ సీపీఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్లమెంట్ లో వివిధ రాజకీయ పార్టీల నుండి పోటీ చేస్తున్న నాయకులందరూ ప్రజా సమస్యల పట్ల ఎటువంటి అవగాహన లేకున్న మద్యం,డబ్బు బలంతో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని భువనగిరి పార్లమెంటు పరిధిలో తెలంగాణ సాయుధ పోరాట విజయాలను స్మరిస్తూ మతతత్వ మరియు పెట్టుబడిదారీ వ్యవస్థల అభివృద్ధి కోసం పనిచేస్తున్న పార్టీలను ఓడించాలని రాజ్యాంగ పరిరక్షణ కోసం సీపీఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ మాజీ మండల కార్యదర్శి బండారు శ్రీరాములు మండల కార్యదర్శి వర్గ సభ్యులు టం టం వెంకటేష్ నాయకులు మంద కిరణ్ మాదారం శివ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కై ఇంటిటి ప్రచారం చేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

**రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కై ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ, జన్మభూమి కాలనీ, శివమ్మ కాలనీ మరియు పలు కాలనీలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి ఇంటిటి ప్రచారం చేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ**





శేరిలింగంపల్లి నియోజకవర్గం ఏప్రిల్ 28 జనసముద్రం న్యూస్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని, కాసాని ని అఖండ మెజారిటీతో గెలిపించి కేసీఆర్ గారికి కానుకగా ఇద్దాం అని ఎమ్మెల్యే గాంధీ ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని,ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ గారికి కానుకగా ఇస్తామన్నారు. పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందని,కేసీఆర్ గారిని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలను ఏ ఒక్క గ్యారెంటీ అమలు చేయలేదని ప్రజలకు వివరిస్తూ, మోసం చేసే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దని, ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటూ, కాపాడుకుంటూ వచ్చిన పార్టీ మన బీఆర్ఎస్ పార్టీ అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిత్యవసర సరుకులు, గ్యాస్ ధరలను పెంచి సామాన్యుల బ్రతుకులపై గుది బండగా మారిందని, మత రాజకీయాలు చేసి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం తప్పా ఈ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని, గౌరవ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ హయాంలో రాష్ట్రంలోని పేదలకు అందిన ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధి ,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. కాసాని జ్ఞానేశ్వర్ ను అత్యధిక భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయం అని ఈ విజయం ను తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ కి కానుకగా ఇస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసే బండి సంజయ్‌కు మరొకసారి అవకాశం ఇవ్వండి

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ



చొప్పదండి(జనసముద్రం న్యూస్):తేదీ 28.4.2024 రోజున చొప్పదండి మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో ఇంటింటా ప్రచారం భాగంలోకరీంనగర్ పార్లమెంట్ సభ్యులు భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేస్తున్న బండి సంజయ్ కుమార్ గారికి మరొకసారి అవకాశం ఇచ్చి అధిక మెజార్టీతో గెలిపించాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్లాపూర్ ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ ప్రజలను కోరారు బండి సంజయ్ కుమార్ గారు నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేసే నాయకుడని గతంలో కేసీఆర్ ప్రభుత్వం మీద అనేక పోరాటాల చేస్తే ప్రజల కోసం పోరాడిన వ్యక్తి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై నిరంతరము పర్యవేక్షించే నాయకుడని కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో అనేక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసిన ఏకైక వ్యక్తి అని ముఖ్యంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలోని తీగల గుంటపల్లి వద్ద రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి మంజూరు 154 కోట్లు మంజూరు చేయించి పనులను నడిపిస్తున్నటువంటి వ్యక్తిని కరీంనగర్ లోని ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలకు అటానుమస్ హోదా శాతవాహన యూనివర్సిటీకి 12 బి హోదా మరియు స్మార్ట్ సిటీ కోసం అనేక నిధులు మంజూరు చేసి కరీంనగర్ అభివృద్ధికి తోడ్పడినటువంటి వ్యక్తిని వరంగల్ టు జగిత్యాల వరకు ఫోర్ లైన్ కోసం 2200 కోట్ల రూపాయలను మంజూరు చేయించి రోడ్లు పనులను శరవేగంగా నడిపిస్తున్నటువంటి నాయకుడని గత రాష్ట్రంలో ప్రభుత్వంలో అరాచక పాలనా కొనసాగుతుందని ప్రజా సంగ్రామ పాదయాత్ర ద్వారాఅనేక సమస్యలపై పోరాటం చేసినటువంటి పోరాటయోధుడని అందుకే కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని మేధావులు విద్యార్థులు మహిళలు ఓటర్ మహాశయులందరు కూడా ఆలోచించి కరీంనగర్ కమలం పువ్వు గుర్తుపై పోటీ చేస్తున్న బండి సంజయ్ కుమార్ గారికి ఓటు వేసి దేశంలో నరేంద్ర మోడీ గారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలను కోరారు ఈ ప్రచార భాగంలో బూత్ అధ్యక్షులు విలాసాగర్ అంజయ్య కోలాపూర్ కార్తీక్ గజ్జల రవి బత్తుల నరేష్ దేవేందర్ రెడ్డి కనకయ్య పోచయ్య రవి వనపర్తి చంద్రయ్య తిరుమల్ తదితరులు పాల్గొన్నారు



## పెళ్లిరోజు వేడుకకు హాజరైన జెడ్పీటీసీ గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్. 28,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన దాచేపల్లి సోమయ్య -సరోజమ్మ గార్ల దంపతులకు 50వ పెళ్లిరోజు వేడుకలకు ( గోల్డెన్ జూబ్లీ ) హాజరైన యదాద్రి భువనగిరి జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ స్థాయి సంఘం చైర్మన్,బీబీనగర్ జెడ్పీటీసీ గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు,బీబీనగర్ మాజీ సర్పంచ్ మల్లగారి శ్రీనివాస్ దంపతులు. ఈ కార్యక్రమంలో ఎండి. మోయిన్,తుమ్మల నరసింహారెడ్డి,ఎలుగల నరేందర్,పొట్ట నవీన్ కుమార్ పాల్గొన్నారు.



## సేవాలాల్ దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 28, (పాపన్నపేట) సేవాలాల్ దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు మెదక్ నియోజకవర్గంలోని పాపన్నపేట మండలంలోని రాజ్యా తండాలో సేవాలాల్ దేవాలయంలో నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ప్రశాంత్ రెడ్డి, తాండ గ్రామస్తులు పాల్గొన్నారు



## రైతుల పాలిట శాపంగా మారిన విద్యుత్ నియంత్రికలు

## పంట నష్టపోతున్నామని రైతుల ఆవేదన

జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 28, (పాపన్నపేట ) పాపన్నపేట మండల పరిధిలోని నామాపూర్ గ్రామంలో గత పక్షం రోజుల్లోనే విద్యుత్ నియంత్రిక పాడైపోయిందని స్థానిక మరమ్మతు కేంద్రానికి తీసుకు వస్తే దానికి బదులుగా వేరొక విద్యుత్ నియంత్రికను ఇచ్చారు అయినప్పటికీ ఆ విద్యుత్ నియంత్రిక కేవలం ఒక్కరోజు మాత్రం నడిచి మళ్లీ కాలిపోయిందని నామాపూర్ గ్రామస్తులు తెలిపారు నామాపూర్ నుండి పాపన్నపేట విద్యుత్ మరమ్మతు కేంద్రానికి తీసుకురావడానికి ట్రాక్టర్ కిరాయి సుమారు 2000 నుంచి 3000 రూపాయల వరకు ఖర్చు వస్తుందని రైతులు వాపోతున్నారు ప్రభుత్వ వాహనం ఉన్న సకాలంలో రాకపోవడంతో స్థానిక మరమ్మత్తు కేంద్రానికి రైతులు తమ సొంత డబ్బులతో మరమ్మతు కేంద్రానికి నియంత్రిక తీసుకురావడం జరుగుతుంది దీంతో పక్షం రోజుల్లో కాలిపోవడం పట్ల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ప్రభుత్వ వాహనంలో విద్యుత్ నియంత్రికను పంపి ఇవ్వాలని డిమాండ్ చేశారు



## శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ

## బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త సానికుడిలాగా పని చేయాలి

### శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని,ప్రతి కార్యకర్త ఒక్క సానికుడిలాగా పని చేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ గారు

శేరిలింగంపల్లి మాదాపూర్ డివిజన్ ఏప్రిల్ 28 జనసముద్రం న్యూస్ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని మాదాపూర్ డివిజన్ సుబాష్ చంద్ర బోస్ నగర్ నుంచి నాయకులు ఇస్మాయిల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన స్థానిక నాయకులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్.ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్, ఖలీల్, రిజ్వాన్ మరియు స్థానిక నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## వలిగొండ మండలంలో బిఆర్ఎస్

## ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ ఎన్నికల ప్రచారం

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.28,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా భువనగిరి నియోజకవర్గం వలిగొండ మండలం పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్,మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ కాని ఫ్లాట్లకూ

## రుణాలిస్తారా? తెలియాలంటే ఇది చదవాల్సిందే



హోమ్ లోన్లను మంజూరు చేసే బ్యాంకులు, ఇతర రుణదాతలు చట్టబద్ధంగా డాక్యుమెంట్లు కలిగిన ఆస్తులపై రుణాలను మంజూరు చేస్తాయి. ఎందుకంటే రుణం ఇచ్చేటప్పుడు వారు ప్రాథమికంగా నిర్ధారించుకునే అంశం అదే. లేకపోతే ఆర్థిక నష్టాలతో పాటు చాలా ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. ఆస్తికి సంబంధించి రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు వారు మంజూరు చేసిన రుణానికి భద్రతగా ఉంటాయి. కాని ఫ్లాట్లకూ రుణాలిస్తారా? తెలియాలంటే ఇది చదవాల్సిందే..సొంత ఇల్లు ఏర్పాటు చేసుకోవడం ఈ రోజుల్లో ప్రతి ఒక్కరి కల. తమ ఆదాయానికి అనుగుణంగా ఇల్లు, ఫ్లాట్ ను సమకూర్చుకోవడానికి ప్రయత్నాలు చేస్తారు. ముఖ్యంగా ఇల్లు లేదా ఫ్లాట్ కొనుగోలు చేయడానికి హోమ్ లోన్ల పై ఆధారపడతారు. ప్రతినెలా వాయిదాల రూపంలో ఈఎంఐలు కట్టేలా రుణాలను తీసుకుంటారు. రిజిస్ట్రేషన్ అయిన ఫ్లాట్లకు అన్ని బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తాయి. కానీ అన్ రిజిస్టర్డ్ ఫ్లాట్లకు రుణాలు ఇస్తారా? వాటిని కొనుగోలు చేస్తే కలిగే ఇబ్బందులు వస్తాయా? వాటిపై లోన్లు కావాలంటే ఏం చేయాలి? పూర్తి వివరాలు తెలుసుకుందాం రండి..అన్ రిజిస్టర్డ్ ఆస్తులతో ఇబ్బందులు..ప్రభుత్వానికి సంబంధించిన స్థానిక ఆస్తి రిజిస్ట్రీల కింద అధికారికంగా నమోదు చేయబడని వాటినే అన్ రిజిస్టర్డ్ ఆస్తులు అంటారు. వాటి నిర్మాణం పూర్తి కాకపోవడం, పత్రాల పని ఇంకా పురోగతిలో ఉండడం, ఆస్తిని నమోదు చేయడానికి యజమాని ఇష్టపడకపోవడం తదితర అంశాలు దానికి కారణం కావచ్చు. ఏదిఏమైనా ఆస్తి రిజిస్ట్రేషన్ అనేది కేవలం చట్టపరమైన అవసరం మాత్రమే కాదు. దాని యజమాని ప్రామాణికతను కూడా తెలియజేస్తుంది. ఆ ఆస్తిపై వివాదాలు, పునఃవిక్రయంలో ఇబ్బందులు కూడా కారణమవుతాయి.చట్టబద్ధమైన పత్రాలు అవసరం..హోమ్ లోన్లను మంజూరు చేసే బ్యాంకులు, ఇతర రుణదాతలు చట్టబద్ధంగా డాక్యుమెంట్లు కలిగిన ఆస్తులపై రుణాలను మంజూరు చేస్తాయి. ఎందుకంటే రుణం ఇచ్చేటప్పుడు వారు ప్రాథమికంగా నిర్ధారించుకునే అంశం అదే. లేకపోతే ఆర్థిక నష్టాలతో పాటు చాలా ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. ఆస్తికి సంబంధించి రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు వారు మంజూరు చేసిన రుణానికి భద్రతగా ఉంటాయి.

# మంచినీళ్ళ కోసం రోడ్డెక్కిన ఉప్పలపాడు గ్రామ ప్రజలు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 28, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో నీటి ఎద్దడి ఎక్కువగా ఉండటంతో మంచినీళ్ళ కోసం ఆ గ్రామ ప్రజలు ఆదివారం మెయిన్ రోడ్ పై కూర్చొని ధర్నా చేపట్టారు.గత నాలుగు రోజులుగా గ్రామంలో నీటి సరఫరా నిలిచిపోవడంతో రోడ్డెక్కారు. పక్కనే నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఉన్నా తాగునీటి కోసం నోచుకోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నాయకులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ ధర్నా తో కాసేపు ట్రాఫిక్ జామ్ అయ్యింది. విషయం తెలుసుకున్న వెల్దుర్తి ఎస్సై శ్రీహరి అక్కడికి చేరుకుని సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పటంతో ధర్నా విరమించారు.



## కారంపూడి లో 3వ రోజూ కొనసాగిన జూలకంటి శోభారాణి ఎన్నికల ప్రచారం





జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 28, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి.మాచర్ల నియోజకవర్గ టీడీపీ జనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి సతీమణి శోభారాణి ఎన్నికల ప్రచారం కారంపూడి లో మూడవ రోజు కొనసాగింది. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ అధికారంలోకి రాగానే అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం , సంవత్సరానికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఫ్రీ , తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువు కుంటే వారికి ఒక్కొక్కరికి సంవత్సరానికి 15000/- లాంటి పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ కటికల బాలకృష్ణ మరియు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సల్వాజి మహేందర్ రావు సొంత గూడు కాంగ్రెస్ లో చేరిక పట్ల మండల ప్రజల హర్షం

జనసముద్రం దినపత్రిక ,బెల్లంపల్లి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 28,పెద్దపల్లి పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ గెలుపుకోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిగా గెలుపుకోసం కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎఐసిసి నాయకులు రోహిత్ చౌదరి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం రోజున కన్నెపల్లి మండలంలోని జనకాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన జాయినింగ్ కార్యక్రమంలో బిజెపి, బీఆర్ఎస్ నుండి భారీగా కార్యకర్తలు చేరారు. మొదటగా తాండూరు మండలం నుండి మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహేందర్ రావు ఆధ్వర్యంలో సుమారు 200 మంది ఇతర పార్టీల నుండి కార్యకర్తలు,నాయకులు పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వినోద్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రావు సాబ్ ఇతర పార్టీల నుండి వచ్చే నాయకులను, కార్యకర్తలను త్వరగా పార్టీలోకి స్వాగతం పలకాలని సూచించారు.అనంతరం మహేందర్ రావు ఐబీ సెంటర్లో మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో తాండూర్ మండల్ నుండి భారీ మెజారిటీ తీసుకొస్తామని ధీమా వ్యక్తం చేశారు.1976 నుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నానని అంచలంచలుగా ఎదుగుతూ 12 సంవత్సరాలు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా, పార్టీ పదవులతో పాటు తాండూర్ సర్పంచ్ గా ప్రజా సేవ చేశానని తెలిపారు.తన రాజకీయ జీవితంలో క్రమశిక్షణకు మారుపేరుగా నాయకులను కార్యకర్తలను తయారు చేసి వివిధ పదవులు వారికి ఇచ్చానన్నారు. పదవులు కొత్త కాదని



రాష్ట్ర నాయకత్వం, ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పనిచేస్తానని అన్నారు. భూ దందాలతో కాంగ్రెస్ పార్టీకి చెడ్డపేరు తెచ్చేవారిని ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు. కాంగ్రెస్లో చేరిక సందర్భంగా మహేందర్ రావు అభిమానులు, కార్యకర్తలు ఐబీ చౌరస్థలో టపాసులు కాల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.

# లౌకిక ప్రజాస్వామ్య శక్తులను గెలిపించండి

మునగాల జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 28 మునగాల:- కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండి ప్రజా వ్యతిరేక విధానాలను ఆలంబిస్తూన్న మతతత్వ పార్టీ బిజెపిని ఓడించి లౌకిక ప్రజాస్వామ్య శక్తులను గెలిపించాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బుర్రి శ్రీరాములు అన్నారు. శనివారం మండలంలోని నేలమర్రి గ్రామం అమరవీరుల స్మారక భవనంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ సమావేశం బచ్చలకూర రాందాసు అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం10యేండ్లు కాలంలో రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను అవలంబిస్తూ రైతులకు వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలను తెచ్చిందని రైతులు 13 నెల పోరాటాల ఫలితంగా ఆ చట్టాలను వెనుకకు తీసుకుందని. రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తుందని. ప్రజాస్వామ్యమని ఖూనీ చేస్తూ కోట్లాది రూపాయలు సంపన్నులకు రాయితీలుస్తూ ప్రజలపై అనేక భారాలను మోపుతుందన్నారు. ఈ తరుణంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో మతతత్వ పార్టీ బిజెపిని ఓడించి లౌకిక ప్రజాస్వామ్య శక్తులను గెలిపించి అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య,




చివ్వేంల పార్టీ మండల కార్యదర్శి బచ్చలకూర రామ్ చరణ్, కార్యదర్శివర్గ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మండవ వెంకటాద్రి, మామిడి గోపయ్య, గ్రామ శాఖ కన్వీనర్ బట్టుపల్లి ఉపేందర్, శాఖా కార్యదర్శులు జీడయ్య, కోటయ్య, సుధాకర్, సికిందర్, నరేష్, వెంకన్న, లింగయ్య, రమణయ్య రామాంజనేయులు గోపయ్య, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు



## వినోద్ కుమార్ ను గెలిపించాలంటూ..

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి ప్రచారంలి

చొప్పదండి(జన సముద్రం న్యూస్):మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కా రెడ్డి ఆధ్వర్యంలో ప్రశ్నించే గొంతుక మన ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ గారి తరపున రేవెల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం బిఆర్ఎస్ నిర్వహించడం జరిగింది మాజీ సర్పంచ్ కొత్తూరి లింగమ్మ మాజీ ఉప సర్పంచ్ కొత్తకొండ కొమరయ్య మాజీ వార్డ్ నెంబర్ అంతగిరి అంజయ్య సింగిల్ విండో వైస్ చైర్మన్ గజ్జల గణపతి సింగిల్ విండో డైరెక్టర్ గోపగోని మల్లేశం మరియు కొత్తూ రాజేందర్ తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు

## భువనగిరిలో బిజెపి కిసాన్ మోర్చా రైతు సమ్మేళనం

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.28,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:




జనసముద్రం న్యూస్ భువనగిరిలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి కిసాన్ మోర్చా రైతు సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథులు హాజరయ్యారు. భువనగిరి పార్లమెంట్ వ్యాప్తంగా రైతులు,వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీ నేతలను మర్యాదపూర్వకంగా

## కలిసిన తీన్మార్ మల్లన్న,కాసుల ఆంజనేయులు గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.28,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్,మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మరియు యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్.రెండు ఫోటోలు తప్పకుండా కవర్ చేయండి సార్.ఈ రెండు ఫోటోలలో వేరువేరుగా ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ, మాజీ మంత్రి ఉన్నారు.



## కుమారి గెవిని. గీతిక 24వ పుట్టినరోజు సందర్భంగా అద్భుత అన్నదానం



రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 28ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం అనంతరాజుపేట వాస్తవ్యులు కీర్తిశేషులు గెవిని సుబ్బరామయ్య, గివిని చిన్నమ్మ దంపతుల కుమారుడు రాజంపేట పట్టణం రామనగర్ నివాసులు గెవిని శ్రీనివాసులు గెవిని సుశీల దంపతుల ప్రధమ కుమార్తె కుమారి గీతిక సాఫ్ట్వేర్ ఉద్యోగి బెంగళూరు, 28 4 2024 ,24 వ పుట్టినరోజు సందర్భంగా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం ఓబులవారిపల్లి మండలం అప్పారావు సర్కిల్ కాశీ నగరం నందు వృద్ధులకు దివ్యాంగులకు బాల బాలికలకు అద్భుత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు అందులో భాగంగా చిన్నారుల మధ్యన వృద్ధుల మధ్యన దివ్యాంగుల మధ్యన భారీ కేక్ కట్ చేసి చిన్నారులకు వృద్ధులకు దివ్యాంగులకు పంచిపెట్టారు అనంతరం వారి చేతులు మీదుగా అందరికీ అద్భుత అన్నదాన కార్యక్రమం ఆదివారం స్పెషల్ ప్రత్యేక భోజనాలను వారి చేతుల మీదుగా కుమారి గెవిని గీతిక మరియు వారి తల్లిదండ్రులు గెవిని శ్రీనివాసులు గెవిని సుశీల మరియు వారి సోదరుడు అందరికీ వడ్డించి అందరి ఆకలి తీర్చిన గొప్ప మనసున్న కుమారి గెవిని గీతిక ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఎంతో మంది పేదల ఆకలి తీర్చాలని ప్రత్యేకమైన పుట్టినరోజు శుభాకాంక్షలు ఆనంద నిలయం నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ పేరుపేరునా ప్రత్యేకంగా తెలిపారు.



## భువనగిరిలో ఎస్సీ మోర్చా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.28,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరిలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బుగ్గ దేవేందర్ ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ ఎస్సీ మోర్చా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆ పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.భువనగిరి పార్లమెంట్ వ్యాప్తంగా బిజెపి ఎస్సీ మోర్చా నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీవన చిత్రానికి అద్దం పట్టే అక్షర సత్యం



జన సముద్రం జమ్మికుంట టౌన్ న్యూస్ ప్రతినిధి: ఏప్రిల్ 31.కాలం మారింది. కపాలంలో ఆలోచన కుంచించుకు పోతూనే ఉంది. నాడున్న ప్రేమలు నేడు జాడ తప్పి, పోడు వ్యవసాయంలో సోడి గింజ కన్నా చిన్న(వై)దై, తోడు లేని అనురాగంతో మోడు వారిన చెట్టు మాదిరిగా మారాయి. మనిషి మోములో ఆనంద మతాబులు కొన ఊపిరితో వెలుగుతూ, అనుబంధాలు కూని రాగం తీస్తున్నాయనటంలో అతిశయోక్తి లేదు.మొన దేలిన ఏకాంత బతుకుల మోహంలో... సుఖ సంతోషాల మోతాదులు సన్నగిల్లిపోతున్నాయని పిన్న వయస్కులకు కూడా ఇట్టే తెలిసిపోతుంది.ఉమ్మడి బతుకుల్లో ఉల్లాస గుమ్మడి పూలు వెల్లివిరుస్తాయని, కలసికట్టు జీవనంలో ఉత్సాహ కెరటాలు ఉవ్వెత్తున ఎగసిపడతాయని సొగసైన చదువుల్లో బిగువైన మర్మాన్ని ఎరుగకున్నారు.చిగురించని ప్రేమాభినాల్లో చమరించే చిరాకు చిటపటలు ఆటవికపాలన చేస్తూ... ఆనంద నిలయానికి అవరోదమైన చాదస్తపు వాస్తు దోషంతో దోస్తీ కట్టాయా..! అనిపిస్తుంది. నేటి కాలం నట్టింటి జీవన చిత్రాలు. అందులో నట కిరీటిల చేష్టలు...మమతల కోవెలలో సమతల సమారాధన... మంచితనం పొదరింట్లో మృధు మధుర భావాల నివేదన, ఆస్వాదన అమృత సమమైన అంతరంగ సరసులో అందమైన కలుపుగోలుతనపు కలువలుగా రూపొందినపుడు... పండంటి జీవితాలు (పండగ) ఆహ్లాదకరమైన వాతావారణంలో పరుగులు పెడతాయి. పచ్చని కాపురాలు స్వర్గ సీమలో విహరిస్తాయి. ఇది సత్యం, నిజం, వాస్తవం. యధార్థం. జోగారావు గొర్లె. 7702966505. పలాస –కాశీబుగ్గ. శ్రీకాకుళం జిల్లా.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాజినేని వెంకటేశ్వరరావు

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 28: డిండి:- నల్లగొండ జిల్లా డిండి మండలం బొల్లనపల్లి గ్రామానికి చెందిన రిటైర్డు విఆర్ఓ పేట అంజయ్య కుమారుడి వివాహ వేడుకులకు చెరుకుపల్లి శ్రీ సాయి రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ డిండి మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో తవక్లాపూర్ మాజీ సర్పంచ్ పొన్నగంటి కృష్ణయ్య,డిండి మాజీ జడ్పిటిసి రాఘవాచారి,డిండి మాజీ జెడ్పిటిసి నల్ల పెద్దులు, ఎమ్మార్పీఎస్టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్ మాదిగ,బీఎస్పీ చింతపల్లి మండల అధ్యక్షులు ముదిగొండ మొగిలి,బిఆర్ఎస్ పార్టీ డిండి మండల నాయకులు గోరేటి జైపాల్,బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు కుందారపు విజయ్ యాదవ్,నాయకులు ఎలిమినేటి ద్రావిడ్,సురేష్ జి,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ నాయకులకు... "పంచాయతీ ఉప సర్పంచ్ కి".. అమ్ముడుపోయిన "ఇరిగేషన్ డిపార్ట్మెంట్"

## రైల్వే కోడూర్ పట్టణ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న "ఇరిగేషన్ డిపార్ట్మెంట్".. మరియు పంచాయతీ వారు... రాజకీయ దురంధరులు

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 28 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో రైల్వే కోడూర్ పట్టణం నందు వెంకయ్య స్వామి గుడి దగ్గర, తడి చెత్తను, పొడి చెత్తను, పంచాయతీ వారు తీసుకుని వచ్చి తిరుపతి ఏరు గట్టు ప్రాంగణమున ఏటిని అర్ధ భాగం పూర్తిగా చదును చేసి... ఏటుకు వస్తున్న నీళ్లను కూడా అడ్డుకట్ట వేసిన విధంగా... ఏటి కట్టను సదరం చేసి... నీటిని పానివ్వకుండా...! పక్కనే ఉన్న రైతు పొలాలు మీదుగా నీళ్లు పోతూ, వారి పొలాలు ఉండే ఉండు మట్టిని కొట్టుకొని పోతూ ఉంటే... అధికార పార్టీ వారు గానీ ,ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు గానీ, ఎమ్మార్వో వారు గానీ, ఎండిఓ వారు గానీ, పట్టించుకున్న పాపాన పోలేదు... ఎన్నో పర్యాయాలు వార్తల్లో పెట్టిన కల్లారా చూడనిట్టు, చదవనిట్టు, నిమ్మక నీరు ఎత్తినట్టు అధికారులు ప్రవర్తించడం చాలా బాధాకరం.. అని స్థానికులు చెప్పుకొచ్చారు...ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కోడూరు పంచాయతీ అధికారులు కోడూరు పట్టణంలోని ఇళ్ల దగ్గర, అంగళ్ళ దగ్గర, సేకరించిన తడి చెత్త, పొడి చెత్తని ,చికెన్ షాపుల్లోను చాపల మార్కెట్ లోని వ్యర్థ పదార్థాన్ని... ప్లాస్టిక్ మరియు, ఎన్నో విసరహిత ప్యాకెట్లని.. హాస్పిటల్స్ లో నుండి వ్యర్థ పదార్థాలను ..అన్నింటిని కూడా వెంకయ్య స్వామి గుడి వద్ద డంపింగ్ యార్డ్ లో కాలుస్తున్నారు, కాల్చినప్పుడు వస్తున్నటువంటి "పొగ" నరసారాం పేట.. వైయస్ రాజారెడ్డి పార్టీ ఆఫీస్.. వసంత నగర్ ....ఉంగరాల నగర్... శాంతినగర్... గుర్రపాలెంకి చేరు కొని ప్రజలకు చాలా ఇబ్బందిగా మారుతున్నది.. ఎన్నో రోజుల నుంచి పేరుకుపోయిన ఈ చెత్తను కాల్చినప్పుడు వచ్చే పొగలో విషవాయువులు ఉంటాయి, ఆ పొగని పీల్చడం ద్వారా సర్వకోటి జీవులకు ఎన్నో రకాలైన క్యాన్సర్... శ్వాస కోస వ్యాధులు... బారిన పడే ప్రమాదం ఉందని పలువురు హెచ్చరిస్తూ ఉండటం ...అంతేగాక పంచాయతీ వారు చూసి చూడనట్టు చోద్యం చూస్తున్నారు... అని పలువురు నిపుణులు హెచ్చరిస్తున్నారు...పార్టీలకు అతీతంగా అందరూ ఈ విషయంపై చర్చి జరిపి దయచేసి డ్రంపు యార్డ్ ని మరొక ప్రదేశానికి





మార్చగలరు, లేనియెడల ఇక్కడ చెత్త కాల్చడం ఆపేసే విధంగా చర్యలు తీసుకోవాలి... ఇదే రిపీట్ అయితే రైల్వే కోడూరు లో ఉన్నటువంటి శ్వాస కోశా వ్యాధులతో ఇబ్బంది పడుతున్న ప్రజలు హాస్పటల్ వారికి... వాళ్ళ జీవితాలు అంకితం చేయాల్సిందే, తప్ప రైల్వే కోడూరు లోని ప్రజలు మరి ఏమీ చేయలేరని.. విశ్లేషకులు, మేధావులు , ఆరోగ్య నిపుణులు, రైల్వే కోడూరు ప్రజలకు హెచ్చరిస్తూ తెలియజేయడమైనది..

# దళిత బహుజనుల అండ నీలి రంగు జండా

## బడుగు బలహీనర్గాల నేత బి ఎస్ పి పార్లమెంట్ అభ్యర్థి విరిగి నేని అంజయ్య



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:28నాగార్జునసాగర్ రాజకీయ నాయకుల్లో అయన ది ఓ ప్రత్యేక శైలి...ముక్కుసూటిగా వెల్తూ మంచికి మంచి, చెడుకి చెడు లాగా నిలబడే వ్యక్తి...అందుకే ఆయన అంటే అయన ఊర్లో నే కాదు నియోజక వర్గం లోను ఓ ప్రత్యేకస్థానంఉంది...ముఖ్యంగా ఎల్లపుడూ బలహీన వర్గాలకు అండదండగా, వాళ్ళ సమస్యలకు ఓ పరిష్కారంగా నిలబడే వ్యక్తి....ఆయనే నిడమానూరు కు చెందిన విరిగేని అంజయ్య...కొందరు అయ్యన్ను వాళ్ళ మనిషిగా మా అంజన్న అని పిలుచుకుంటారు, మరికొందరు మా అంజయ్య సారు అని గౌరవంగా పిలుచుకుంటారు..ఎవరు ఎలా పిలిచిన అపద అంటే చాలు అయన ఆరోగ్యం సహకరించకున్న నేనున్నా అంటూ భరోసా నివ్వడం అయన నైజం...1978 నుంచి రాజకీయాల్లో ఉన్న అయన మొదటి నుంచి బలహీన వర్గాల నుంచి నాయకులైన మాజీ ఎమ్మెల్యే లు నిమ్మల రాములు, గుండెబోయిన రామ్మూర్తి యాదవ్, నోముల నర్సిమయ్య లకు అండగా వెన్నుదండుగా నిలుస్తూ డబ్బు మూటలతో రాజకీయాల్లో గెలవాలనుకునే వారికి దీటుగా నిలిచేవారు...దాదాపు నలబై ఏళ్ల రాజకీయా జీవితంలో డబ్బుకు ప్రాధాన్యం ఇవ్వకుండా మొదట ఏకగ్రీవ సర్పంచిగా, పాక్స్ చైర్మన్ గా, డిసిసిబి డైరెక్టర్ గా ఏ పదవిలో ఉన్న ఆ పదివికి పదిరెట్లు న్యాయం చేస్తూ ప్రజా శ్రేయస్సు కోసమే పనిచేస్తూ వస్తున్నారు.. అలాంటి మన నాయకుడు బడుగు బలహీన వర్గాల గొంతును పార్లమెంటు లో వినిపించాలని, వారి సమస్యల ను కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలనే సంకల్పం తో నల్గొండ పార్లమెంటుకు బహుజన సమాజ్ పార్టీ నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ లోకి దిగుతున్నారు ...డబ్బు మూటలు, మద్యం సీసాలు పంచి ఓట్లు దండుకుని గెలిచిన తర్వత ప్రజా సమస్యల్ని పూర్తిగా పక్కనపెట్టి ,స్వలాభం, సొంత వ్యాపారాల వృద్ధి, స్వాలంబన కోసం పనిచేసే మిగితా డబ్బున్న పార్టీల అభ్యర్థులకు ఓటు వేస్తార లేక అయన పూర్తి జీవితాన్నే ప్రజల కోసం కేటాయించిన మన విరిగినెని అంజయ్య కు ఓటు వేస్తార అనేది మీరే ఆలోచించుకోవాలి. మేము వేసే ఒక్క ఓటు తో గెలుస్తారా అని కానీ అమెరికా లాంటి దేశాల్లో ఆ ఒక్క ఓటు తోనే గెలిచి, ప్రజాసేవలో వారికంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న వారు చాలానే ఉన్నారు..అందుకే ఆలోచించి ఓటు వేయండి, అగ్రవర్ణాల లోని పేదలు, బడుగు బలహీనవర్గల కోసం పనిచేసే మన విరిగినేనీ అంజయ్య ఏనుగు గుర్తు మీద మే 13 న జరిగే ఎన్నికల్లో ఓటు వేద్దాం.. ఏనుగు లాంటి బలం ఉన్న అంజయ్య పార్లమెంటుకు పంపిదాం...బడుగు బలహీనవర్గాల , అగ్రవర్ణ పేదలారా మిగితా పార్టీలు ఇచ్చే 1000,500 కు ఓటు అమ్ముకొకండి..మీ అత్మబిమానాన్ని తాకట్టు పెట్టుకోకండి... గెలిచిన ఓడిన మన వేసే ఓటు బలం చూపించే అవకాశం ఉంది....అందుకే ఆలోచించండి,అందరూ అన్న లాగా పిలుచుకునే అంజన్న కు ఓటు వేయండి. బి ఎస్ పి గెలిపించి ,పార్లమెంట్ లో బహుజన వాణి వినిపించేలా అందరూ కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

## -కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి పొన్నం ప్రభాకర్



జనసముద్రం న్యూస్ కోహెడ ఏప్రిల్ 28: (కోహెడ ప్రసాదరావు)సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో టిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది ఆదివారం ఆ పార్టీ నుండి పెద్ద సంఖ్యలో మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ఆధ్వర్యంలో కార్యకర్తలు సుమారుగా 200 మంది చేరారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో స్థానికంగా ఒక ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఈ చేరిక కార్యక్రమం కోలాహలంగా మారింది. మండలంలోని శనిగరం కు చెందిన మాజీ సర్పంచులు గాదే శ్రీధర్ ,కర్ర రవి మాజీ ఉపసర్పంచ్ లతో కలిసి సుమారు 150 మంది కార్యకర్తలు బి ఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే సముద్రాల గ్రామ మాజీ సర్పంచ్ పిల్లి రాజయ్య, తంగళ్ళపల్లి మాజీ సర్పంచ్ పాము నాగేశ్వరి శ్రీకాంత్, కూరెళ్ల మాజీ సర్పంచ్ బండారి బాలరాజు, గుండారెడ్డిపల్లి కి చెందిన నాయకులు సంజీవరెడ్డి గొట్ల మిట్టకు చెందిన బొలుమల్ల చంద్రయ్య లతోపాటు ఆ గ్రామాలకు చెందిన పలువురు బి ఆర్ ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వీరందరికీ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీలో ఉన్న పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి త్వరలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పార్టీలోకి రానున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.



## పల్లె హెూటల్లో మంత్రి పొన్నం

### -గ్రామస్తులతో కలిసి అల్పాహారం

జన సముద్రం న్యూస్, కోహెడ ఏప్రిల్ 28 :(కోహెడ ప్రసాదరావు) సిద్దిపేట జిల్లా మండల కేంద్రము లోనీ వెంకటేశ్వర గార్డెన్ లో ఆదివారం జరిగే సమావేశం లో పాల్గొనడానికి వెళ్తున్న రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పల్లెటూరు హోటల్లో ఆగి గ్రామస్తులతోపాటు అల్పాహారం చేస్తూ ఆశ్చర్యపరిచారు. మండలంలోని తంగళ్ళపల్లి గ్రామం లో పిల్లి అంజయ్య అనే వ్యక్తి కి చెందిన చిన్న హోటల్ లో ఆయన టిఫిన్ చేశారు. హోటల్లో అంతకుముందే ఉన్న గ్రామస్తులతోపాటు మంత్రి పొన్నం ప్రభాకర్ వచ్చి అల్పాహారం చేస్తూ ఆప్యాయంగా మాట్లాడడంతో అందరూ మరోపక్క మంత్రి ప్రభాకర్ తో తాము అల్పాహారం చేయడం ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.ఆయనతోపాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు. మంత్రి అందరిని అక్కడున్న వారందరినీ ఆప్యాయతో పలకరిస్తూ ఒక్కసారిగా అక్కడున్న వారందరిని సంతోష పరిచారు దీంతో అక్కడి ప్రాంతమంతా సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షుడు పులి రాజు, ముని, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మహ్మద్ అబ్దుల్ రఫీ, అర్చకులు పాల్గొన్నారు.



## వ్యవసాయ శాస్త్రవేత్తను సన్మానించిన ఎమ్మెల్యే మాణిక్ రావు

### -ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్.

సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండలం జనసముద్రం :- ప్రతినిధి కథనం.28ఏప్రిల్. సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండల పరిధిలో కంబాలపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ శ్రీశైలం ఇటీవల విడుదలైన ఏఎస్ఆర్ బి పరీక్షలో వ్యవసాయ శాస్త్రవేత్తగా ఎన్నికైన శుభ సందర్భంగా ఆదివారం శ్రీ వీరభద్ర ఫర్టిలైజర్ లో జహీరాబాద్ శాసనసభ్యులు ఎమ్మెల్యే మాణిక్ రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, పూలమాల శాలువాలతో సన్మానించి, అభినందించారు. తమ ప్రాంతం నుంచి వ్యవసాయ క్షేత్ర వేత్తగా ఎన్నికైనందుకు గర్విస్తున్నామన్నారు, భవిష్యత్తులో రైతు సంక్షేమం కోసం కృషి చేయాలని వారు ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశం, మాజీ అధ్యక్షులు సంగమేశ్వర్ పాటిల్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్, కిషన్, శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ నరసింహ గౌడ్, కంబాలపల్లి టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు విజయ్ పాటిల్, మాజీ ఉపసర్పంచ్ మాణిక్యం యాదవ్, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జై..జపాండి




ఆసియా తూర్పు భాగంలోని జపాన్‌కు, ఐరోపాలోని స్కాండినేవియా ప్రాంతానికి పెద్దగా పోలికలు లేవు. ఒక్క గృహాలంకరణ విషయంలో మాత్రం.. ఉమ్మడి అభిరుచులు ఉన్నాయి. జపాన్‌లోని జపా, స్కాండినేవియాలోని ఆండీలను కలపగా ఏర్పడిన గృహాలంకరణ శాస్త్రమే జపాండి. మినిమలిజం జపాండి ప్రత్యేకత. ప్రకృతి సిద్ధమైన మెటీరియల్‌నే ఉపయోగిస్తారు. ప్లాస్టిక్, ఫైబర్ నిషిద్ధం. తేలికైన రంగులనే ఎంచుకుంటారు. ముదురు వర్ణాలు దూరం దూరం. సహజమైన వెలుగులకు విలువ ఇస్తారు. కృత్రిమ విద్యుత్ దీపాలు దాదాపుగా ఉండవు. చెక్క లేదా రాతితో చేసిన అలంకరణ వస్తువులు వాడతారు. ప్రతి మూలా పూలకుండీ ఉండాల్సిందే. గదిని ఫర్నిచర్‌తో నింపేయకుండా.. ఒకటి రెండు వస్తువులకే పరిమితం చేస్తారు. గదిలోకి సహజమైన వెలుతురు ధారాళంగా వచ్చేలా చూస్తారు. ఈ శైలిలో దాదాపుగా కర్టెన్లు ఉండవు. సూర్యకాంతిని అడ్డుకోవడం పాపమని నమ్ముతారు. తెలుపు, తేలికైన ఇసుక రంగు, లేత గచ్చకాయ రంగులకు జపాండి అలంకరణలో పెద్దపీట వేస్తారు. లేత బూడిద, లేత గులాబీ, లేత నీలం, లేత ఆకుపచ్చ రంగులనూ జొప్పిస్తారు. ఫర్నిచర్ విషయానికి వస్తే రోజువారీ వాడుకలో పనికొచ్చే వాటికే స్థానం. అవసరానికి ఉపయోగపడని వస్తువు ఎంత అందంగా ఉన్నా.. వృథాయే అంటుంది జపాండి.



# అచ్చం అమ్మ చేయిలా..

అమ్మ అరచేయి పొట్ట మీద జోకొడుతుంటేనే బుజ్జి పాప నిద్రపోయేది. ఆ చేయి పక్కకు జరిగిందో నిద్రలేచే పిల్లలు ఎందరో. కానీ ఎంత సేపని చేయి తీయకుండా కూర్చోగలం. అలాంటి సందర్భాల్లో చక్కగా ఉపయోగపడేలా 'బేబీ స్లీప్ సూతింగ్ పామ్ పిల్లోస్' దొరుకుతున్నాయి. ఇవి అచ్చంగా నూలుతో చేసినవి. మనుషుల చేతిని పోలి ఉంటాయి. అంతేకాదు, మీద చేయి వేసినట్టే అనిపించేందుకు కాస్త బరువు జోడించి రూపొందిస్తున్నారు. అందువల్ల ఈ 'చేయి దిండు'ను పాపాయి మీద ఉంచితే తన మీద ఎవరో చేయి వేసుకుని పడుకున్న అనుభూతిని పొందుతారు. హాయిగా నిద్రపోతారు. జాకీ అనే మరో సంస్థ కూడా జాకీ హగ్ పేరిట ఈ తరహాలో పిల్లలను చుట్టేసేలా.. చేతులను పోలిన దిండ్లను తయారు చేస్తున్నది. ఇవి కూడా బిడ్డలను నిద్రపుచ్చడానికి పనికొస్తాయి. వీటితో ఇటు అమ్మ ఎంచక్కా పనిచేసుకోవచ్చు, పాపాయి హాయిగా బజ్జోవచ్చు. ఐడియా అదిరింది కదూ!



# వెండికి వెలకట్టలేం


చాలామందికి వెండి అంటే చిన్నచూపు. నిజానికి ఆభరణంగా అయినా, పెట్టుబడిగా అయినా, వస్తువుగా అయినా.. వెండి వన్నెల ముందు వజ్రమైనా చిన్నబోవాల్సిందే. ఇదో మంచి పెట్టుబడి సాధనం కూడా.


### వెండికి వెలకట్టలేం


చాలామందికి వెండి అంటే చిన్నచూపు. నిజానికి ఆభరణంగా అయినా, పెట్టుబడిగా అయినా, వస్తువుగా అయినా.. వెండి వన్నెల ముందు వజ్రమైనా చిన్నబోవాల్సిందే. ఇదో మంచి పెట్టుబడి సాధనం కూడా. ఇటీవల, ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో నిపుణులు రజతాన్ని ఆకాశానికి ఎత్తేశారు. గాలిలోని ఆక్సిజన్, సల్ఫర్ కణాల ప్రభావంతో వెండి రంగు మారుతుంది. కాబట్టి, గాలి చొరబడని సంచిలో వెండి వస్తువులను భద్రపరచాలి. ఒక్కో వస్తువును ఒక్కో కాగితంలో చుడితే.. వెండి పాత్రల మీద గీతలు పడకుండా కాపాడుకోవచ్చు. వెండిని భద్రపరిచే పాత్రలో ఓ బొగ్గు ముక్క లేదా సిలికా జెల్ ప్యాక్ కనుక వేస్తే.. అవి గాలిలోని తేమను శోషించుకుంటాయి. వెండి కళాత్మక వస్తువులకు వెల్వెట్ లేదా మైక్రోఫైబర్ ప్యాకింగ్ ఉత్తమం. రజతం అత్యుత్తమ పెట్టుబడి మార్గం కూడా. ద్రవ్యోల్బణాన్ని నిలువరించే శక్తి దీనికి ఉంది. ఆభరణాల మార్కెట్‌లో బంగారానికి ఉన్నంత ఆదరణ వెండికీ ఉంది. నిజానికి ట్రెండీ నగల తయారీ వెండితోనే సాధ్యం.

# గోడలపై.. ఘోరారణ్యం!

బాల్కనీలో తోటలనూ, కుండీల్లో మొక్కలనూ పెంచడం కాదు.. గోడల మీద ఏకంగా అడవుల్ని సృష్టించండి. అతిథులను ఆశ్చర్యానికి గురిచేయండి. ఇదీ ఓ కళే. ఓ చిన్న ఫ్రేమ్‌తో సరిపెడతారా, మొత్తం గోడకు విస్తరిస్తారా అన్నది మీ ఇష్టం. 'మోస్ వాల్ ఆర్ట్' ఇప్పుడు ఇంటీరియర్ డిజైనింగ్‌లో సరికొత్త ట్రెండ్. కార్పొరేట్ ఆఫీసుల ముస్తాబులోనూ భాగం అవుతున్నది. మొక్కలు, ఎండు కొమ్మలు, చిన్నచిన్న రాళ్లు, ఎండిన వేళ్లు, 0పూలు.. ఇవే ముడిసరుకు. అంత ఓపిక లేనివారికి ఆన్‌లైన్‌లో రెడీమేడ్‌గానూ దొరుకుతున్నాయి. వీటివల్ల ఇంటికి కొత్త అందం వస్తుంది. ఆహ్లాదంగానూ అనిపిస్తుంది.







# సెప్టెంబర్‌లో గేమ్‌ఛేంజర్

రామ్‌చరణ్ 'గేమ్‌ఛేంజర్' సినిమా ఎప్పుడు విడుదల అవుతుంది? అనేది మొన్నటివరకూ మిలియన్ డాలర్ల ప్రశ్న. కనీసం ట్రైలర్ అయినా విడుదల చేస్తే బావుండని అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు. మొన్నామధ్య పాట విడుదల చేయనున్నట్టు వార్తలొచ్చాయి. మళ్లీ ఏమైందో ఏమో.. చడీచప్పుడూ లేదు. ఎట్టకేలకు 'గేమ్‌ఛేంజర్' సినిమాకు సంబంధించిన అప్‌డేట్‌ను నిర్మాత దిల్‌రాజు రివీల్ చేశారు. ఆయన 'సలార్' సినిమా చూసి వస్తూ, మెగా అభిమానులకు చిక్కారు.వారు అడగడంతో 'గేమ్‌ఛేంజర్'ని వచ్చే ఏడాది సెప్టెంబర్‌లో విడుదల చేయనున్నట్టు ఆయన తెలియజేశారు. మెగా అభిమానులకు ఇది పెద్ద శుభవార్తే. రామ్‌చరణ్ కెరీర్‌లోనే భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న చిత్రం 'గేమ్‌ఛేంజర్'. దక్షిణాది దిగ్గర్శకుడు శంకర్ సామాజిక అంశాల సమాహారంగా, వాణిజ్యఅంశాల మేలుకలయికగా 'గేమ్ ఛేంజర్' సినిమాను రూపొందిస్తున్నారు. రామ్‌చరణ్ ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ సినిమాలో కియారా అద్వానీ, అంజలి కథానాయికలు. ఎస్.జె.సూర్య, శ్రీకాంత్, సునీల్ కీలక పాత్రధారులు.



# అవన్నీ హింసను ప్రేరేపిస్తున్నాయని అనగలమా?

'సినిమా ఎలా ఉంటుందో ట్రైలర్, టీజర్ చెబుతున్నాయి. నచ్చిన జానర్‌ని ఎంచుకొని జనాలు సినిమాలు చూస్తున్నారు. ఇక్కడ ఎవరి అభిరుచి వారిది. మాస్ సినిమాలు ఎక్కువ మందికి ఇష్టం. కాబట్టి ఆ తరహా సినిమాలు ఆడుతున్నాయి. అంతేతప్ప సినిమాలు జనాల మైండ్‌సెట్‌ని మార్చడంలేదు. మాస్ సినిమాలు చూడటం హింసను ప్రేరేపించడం కాదు. మాస్ సినిమాలు హింసను ప్రేరేపించవు' అని శ్రుతిహాసన్ అంటున్నది. ఆమె నటించిన 'సలార్' సినిమా వసూళ్లలో దూసుకుపోతున్నది. ఈ నేపథ్యంలో సినిమాపై వస్తున్న నెగెటివ్ కామెంట్లకు ఆమె సమాధానమిచ్చింది. 'ఏది చూడాలో.. ఏది వినాలో జనాలకు తెలుసు. ఎవరికి నచ్చినవి వాళ్లు చూస్తారు. 'సలార్' అందరికీ నచ్చుతుంది. అందుకే చూస్తున్నారు. చూసిన ప్రతి ఒక్కరూ బయటకొచ్చి ప్రభాస్‌లా ఫైట్స్ చేయరు కదా. ఆ మాటకొస్తే మన పురాణాల్లోనే హింస ఉంది. అవన్నీ హింసను ప్రేరేపిస్తున్నాయని అనగలమా?' అంటూ ప్రశ్నించింది శ్రుతిహాసన్. ఈ ఏడాది ఆమె నటించిన వాల్తేరువీరయ్య, వీరసింహారెడ్డి, సలార్ సినిమాలు బ్లాక్ బస్టర్ హిట్స్‌గా నిలిచాయి. ఈ ఏడాది మూడు హిట్స్ అందుకున్న ఏకైక హీరోయిన్ శ్రుతిహాసన్ కావడం విశేషం.



# 1940 నేపథ్యంలో..

ధనుష్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'కెప్టెన్ మిల్లర్'. అరుణ్ మాథేశ్వరన్ దర్శకుడు. జి.శరవణన్, సాయి సిద్ధార్థ్ నిర్మాతలు. ధనుష్ కెరీర్‌లోనే భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. గురువారం ఈ చిత్రంలోని 'క్రీనీడలే..'అంటూ సాగే రెండో పాటను విడుదల చేశారు. జీవీ ప్రకాష్ స్వరపరచిన ఈ పాటకు రాకేందుమౌళి సాహిత్యాన్ని అందించారు. జావేద్ అలీ ఆలపించారు. ఈ పాటలో ధనుష్, ప్రియాంక అరుళ్ మోహన్ కెమిస్ట్రీ ఆకట్టుకునేలా ఉంది. '1930-40 నేపథ్యంలో పీరియాడిక్ ఫిల్మ్‌గా తెరకెక్కిస్తున్నాం. టీజర్‌కు జాతీయ స్థాయిలో పేరొచ్చింది. సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం' అని చిత్ర బృందం పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: సిద్ధార్థ నుని, నిర్మాణ సంస్థ: సత్యజ్యోతి ఫిల్మ్స్, రచన-దర్శకత్వం: అరుణ్ మాథేశ్వరన్.



# షారుక్ హ్యాట్రిక్

బాలీవుడ్‌లో ఈ ఏడాది భారీగా అచ్చొచ్చిన నటుడు ఎవరని అడిగితే షారుక్ ఖాన్ పేరే వినిపిస్తుంది. కొన్నాళ్లుగా సరైన హిట్ లేక సతమతమవుతున్న కింగ్ ఖాన్ 2023లో హ్యాట్రిక్ విక్టరీ సొంతం చేసుకున్నాడు. 'పఠాన్', 'జవాన్' చిత్రాలు బాక్సాఫీస్ రికార్డులు తిరగరాశాయి. తాజాగా విడుదలైన 'డంకీ' కూడా సూపర్ హిట్ కావడంతో షారుఖ్ అభిమానులు పండుగ చేసుకుంటున్నారు. ఈ ఏడాది జనవరి 25న విడుదలైన 'పఠాన్' వరల్డ్ వైడ్‌గా సుమారు రూ.1,065 కోట్లు రాబట్టింది. సెప్టెంబర్ 7న విడుదలైన 'జవాన్' సినిమా 'పఠాన్'ను మించి కలెక్షన్లు కొల్లగొట్టింది. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ. 1,150 కోట్లు వసూలు చేసింది. ఈ నెల విడుదలైన 'డంకీ' కూడా సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకొని షారుఖ్‌కు హ్యాట్రిక్ విక్టరీని కట్టబెట్టింది. ఈ సినిమా కూడా వెయ్యి కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయమని సినీపండితుల విశ్లేషణ. 'సలార్' సినిమా విడుదలతో 'డంకీ' కలెక్షన్లు కొంత తగ్గినా.. వెయ్యి కోట్లు గ్యారెంటీ అని చెబుతున్నారు.



# హాలీవుడ్ నటులతో కన్నప్ప

మంచు విష్ణు నిర్మిస్తూ.. నటిస్తున్న భక్తిరసాత్మక చిత్రం 'కన్నప్ప'. మహాపుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి స్థలపురాణం ఆధారంగా ముఖేష్‌కుమార్‌సింగ్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో మోహన్‌బాబు, మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్, ప్రభాస్ ప్రత్యేకపాత్రలు పోషిస్తుండటం విశేషం. న్యూజిల్యాండ్‌లో 90రోజుల పాటు జరిగిన చిత్రీకరణతో తొలి షెడ్యూల్ పూర్తయింది. ఈ సందర్భంగా నిర్మాత, నటుడు డా.మోహన్‌బాబు తన ఎక్స్(ట్విటర్) ద్వారా షెడ్యూల్ విశేషాలు తెలిపారు. 'న్యూజిలాండ్‌లో తొలి షెడ్యూల్ పూర్తయింది. ఈ చిత్రంలో 600 మంది హాలీవుడ్ నటులు కూడా నటించారు. థాయిలాండ్, న్యూజిలాండ్‌కు చెందిన సాంకేతిక నిపుణులు ఈ సినిమాకు పనిచేశారు. 90రోజుల పాటు అద్భుతమైన లొకేషన్స్‌లో ఆ పరమేశ్వరుడు, షిర్డీసాయినాథుని ఆశీస్సులతో అనుకున్నది అనుకున్నట్టుగా దిగ్విజయంగా తొలి షెడ్యూల్‌ని పూర్తి చేసుకొని మన దేశానికి తిరిగి వస్తున్నాం' అని ప్రకటించారు మోహన్‌బాబు.